క్లుప్తంగా

రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలో విద్యార్థి ప్రతిభ


విద్యార్థిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్ బాలగౌడ్

సూర్యాపేటటౌన్: రంగారెడ్డి జిల్లాలో గత డిసెంబర్ 27 నుంచి 29 వరకు జరిగిన రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ పోటీల్లో జిల్లా కేంద్రంలోని శ్రీలక్ష్మి వెంకటసాయి ఒకేషనల్ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థి రాహుల్ రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతి సాధించాడని కళాశాల ప్రిన్సిపాల్ కారింగుల బాలగౌడ్ తెలిపారు. ఈసందర్భంగా బుధవారం కళాశాలలో విద్యార్థిని అభినందించారు.

వ్యక్తిగత గొడవలను పార్టీకి రుద్దడం తగదు

అర్వపల్లి: మండల పరిధిలోని కోమటిపల్లి గ్రామంలో జరిగిన ఘర్షణ వ్యక్తిగత, కుటుంబ గొడవలకు కారణమని, దానిని బీఆర్‌ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీకి రుద్దడం తగదని డీసీసీ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచారి అన్నారు. బుధవారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆరు గ్యారంటీలను చూసి ఓర్వలేకనే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, నాయకులను దూషిస్తున్నారన్నారు. కోమటిపల్లిలో జరిగిన ఘర్షణకు కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, మండల అధ్యక్షుడు మోరపాక సత్యం, శిగ నసీర్‌గౌడ్, దాసరి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల స్వీకరణ

సూర్యాపేట రూరల్: మండల పరిధిలోని ఇమాంపేట గ్రామంలో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 2024–2025 విద్యా సంవత్సరానికి గాను ఐదో తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ ఝాన్సీరాణి బుధవారం తెలిపారు. విద్యార్థులు ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో 2023–24లో 4వ తరగతి చదువుతుండాలని పేర్కొన్నారు. ప్రవేశ పరీక్షల్లో ప్రతిభ, రిజర్వేషన్ ఆధారంగా సీటు కేటాయిస్తారని తెలిపారు. ఈనెల 6వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 11న నిర్వహిస్తారని పేర్కొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

భానుపురి (సూర్యాపేట) : సమస్యలు పరిష్కరించాలని ఆర్టీసీ కార్మికులు సూర్యాపేట డిపో మేనేజర్ సురేందర్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ ఓటీ డ్యూటీలను రద్దు చేసి అన్ని డ్యూటీలను స్పెషల్ ఆఫ్, డేఅవుట్లుగా మార్చాలన్నారు. వన భోజనాలకు సంబంధించిన అమౌంట్‌ను కార్మికుల బకాయిల రూపంలో ఇచ్చే విధంగా యాజమాన్యానికి రిప్రజెంటేషన్ పంపాలని కోరారు. వారిలో డిపో జేఏసీ నాయకులు అంజయ్య, డి.రవికుమార్, బత్తుల సుధాకర్, లక్ష్మయ్య, యల్లమ్మ, ఏలేంద్ర, జరీనా బేగం, జేపీరావు, వెంకటేశ్వర్లు ఉన్నారు.

టెట్ క్వాలిఫై ఉపాధ్యాయులకే పదోన్నతులు కల్పించాలి

నూతనకల్: టెట్ క్వాలిఫైడ్ ఉపాధ్యాయులకే పదోన్నతులు కల్పించాలని టెట్ క్వాలిఫైడ్ టీచర్స్ ఫోరం జిల్లా కన్వీనర్ బత్తుల ఉపేందర్ కోరారు. బుధవారం నూతనకల్ మండల కేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. టెట్ అర్హత లేని ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులు టెట్ రాసి క్వాలిఫై కావడం తప్పనిసరి అని తెలిపారు. ఎన్‌సీటీఈ అనుమతి తీసుకొని టెట్ నిర్వహించాలని కోరారు.

అయోధ్య రాముడి అక్షింతల పంపిణీ


అక్షింతలు పంపిణీ చేస్తున్న భక్తులు

భానుపురి (సూర్యాపేట): సూర్యాపేటలోని విద్యానగర్‌లో ఇంటింటికీ అయోధ్య శ్రీరామ అక్షింతలు పంపిణీ చేస్తున్నట్లు శ్రీరామజన్మ భూమి తీర్థ క్షేత్ర జిల్లా సంయోజకులు పర్వతం శ్రీధర్, విద్యానగర్ సంయోజకులు ఈగ దయాకర్‌గుప్త తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని శ్రీరామలింగేశ్వర దేవాలయంలో అయోధ్య శ్రీరామ అక్షింతలకు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో విద్యానగర్ సహ సంయోజకులు పసునూరి దినేష్, సభ్యులు పెండెం చంద్రశేఖర్, ఆంగోతు భావ్ సింగ్, పబ్బా ప్రకాష్, పోశం శివ, తండు సతీష్, రుద్రంగి సత్యనారాయణ, మణికంఠ, వెంకన్న, బిల్లా కేశవులు, రాములు, దేవరశెట్టి సుగుణ, ఈగ విజయలక్ష్మి, ఇమ్మడి పద్మ, భవాని తదితరులు పాల్గొన్నారు.

తలంబ్రాలకు పూజలు

తుంగతుర్తి: అయోధ్య రాముడి తలంబ్రాలు ఇటీవల మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయానికి చేరాయి. ఈ సందర్భంగా బుధవారం రామలీల కమిటీ సభ్యులు, భక్తులు ఆలయంలో తలంబ్రాలకు ప్రత్యేక పూజలు చేసి, పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో అర్చకులు కాటూరు రామాచార్యులు, సైదులు, మధు, నాగమల్లు, వెంకన్న, మల్లయ్య, లింగయ్య, కనకయ్య, సూరయ్య, భక్తులు పాల్గొన్నారు.

సావిత్రీబాయికి ఘన నివాళి


అర్వపల్లిలో సావిత్రీబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

భానుపురి (సూర్యాపేట): తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా సావిత్రీబాయి పూలే ఎందరో మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దిన మహనీయురాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వసంత సత్యనారాయణ పిళ్లై అన్నారు. బుధవారం ఆమె జయంతి సందర్భంగా తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మట్టిపల్లి మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో సూర్యాపేట పట్టణంలోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద సావిత్రీబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు తలమల్ల హసేన్, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి కంచుకోముల వెంకట్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఖమ్మంపాటి బిక్షపతి, బత్తుల కౌసల్య, కుశలవ, తాళ్లూరి వెంకన్న, కొమ్ము వెంకన్న, ఎదిండ్ల అశోక్, వెంకటరత్నం పాల్గొన్నారు.

సూర్యాపేటటౌన్ : తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యూటీఎఫ్) ఆధ్వర్యంలో బుధవారం సూర్యాపేట పట్టణంలోని సంఘం కార్యాలయంలో సావిత్రీబాయి పూలే జయంతి జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు అరుణభారతి, సంఘం జిల్లా కోశాధికారి జి.వెంకటయ్య, సీహెచ్.వీరారెడ్డి, ఎం.వెంకన్న, పాపిరెడ్డి, రమేష్, లింగయ్య, కరుణాకర్ రెడ్డి, రమేష్, సైదా తదితరులు పాల్గొన్నారు.

పూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

దురాజ్‌పల్లి (సూర్యాపేట): సావిత్రీబాయి పూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని టీఎస్వీవోస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దున్న శ్యామ్, కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి అన్నారు. బుధవారం సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా సూర్యాపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ఎస్సీ బాలికల ఎస్ఎంహెచ్ హాస్టల్‌లో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ వాణి జ్యోత్స్న, హాస్టల్ సిబ్బంది నసీమా, రమణ, జయమ్మ, సావిత్రమ్మ, ఈదమ్మ, విద్యార్థినులు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..

బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో సూర్యాపేట మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ జుట్టుకొండ సత్యనారాయణ, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం జిల్లా శాఖ అధ్యక్షుడు చలమల నరసింహ, నాయకులు పెండెం కృష్ణ, గోగుల రమేష్, బైరు విజయకృష్ణ, మట్ట రమేష్ యాదవ్, అక్కెనపల్లి శ్రీనివాస్, నారబోయిన వెంకట్, భూపతి నారాయణ గౌడ్, దాసరి వెంకన్న, పల్స సైదులు, దోరేపల్లి రవి, కోడి లింగయ్య, పగిళ్ల వెంకన్న పాల్గొన్నారు.

అనంతారం మోడల్ పాఠశాలలో

తిరుమలగిరి (తుంగతుర్తి): సావిత్రీ బాయి పూలే జయంతి వేడుకలు బుధవారం అనంతారం మోడల్ పాఠశాలలో, తిరుమలగిరి కస్తూర్బా గాంధీ పాఠశాలలో నిర్వహించారు. అనంతారం మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ బాలరాజు, పీడీఎస్‌యూ జిల్లా నాయకులు జక్కుల సుధాకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కిరణ్, బొడ్డు శంకర్, ఉపాధ్యాయులు స్వామి, రజని, రాధ, సౌజన్య, కవిత పాల్గొన్నారు. కేజీబీవీ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు కందుకూరి అంబేద్కర్, మార్పు సంస్థ అధ్యక్షులు ఉత్తమ్‌కుమార్, స్పెషల్ ఆఫీసర్ సుస్మిత, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సావిత్రీబాయి పూలే గొప్ప సంఘ సంస్కర్త

అర్వపల్లి: సావిత్రీబాయిపూలే గొప్ప సంఘ సంస్కర్త అని డీసీసీ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచారి అన్నారు. అర్వపల్లిలో బుధవారం టీఎస్ ఓయూ జేఏసీ చైర్మన్ నోముల వంశీయాదవ్ ఆధ్వర్యంలో స్థానిక సెంటర్‌లో పూలే జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, మోరపాక సత్యం, ఈదురు వీరపాపయ్య, మహరాజు, కృష్ణమూర్తి, దడిపల్లి వెంకట్, అలువాల వెంకటస్వామి, సోమనర్సయ్య, దాసరి సోమయ్య, అశోక్, మధు, ఇమ్మడి సోమయ్య, శిగ నసీర్, మేకల రాంబాబు, స్వరాజ్యం, కనుకు రేణుక, బింగి శ్రీకాంత్, నల్లగుంట్ల శ్రీనివాస్, కౌమారి మహేష్, రాంబాబు, సురేష్, జనార్దన్, కోటిప్రసాద్, అంకిరెడ్డి సైదులు, నాని పాల్గొన్నారు.

జూనియర్ కళాశాలలో...

సూర్యాపేటటౌన్: జిల్లా కేంద్రంలోని శ్రీలక్ష్మి వెంకటసాయి జూనియర్ కళాశాలలో బుధవారం సావిత్రీబాయి పూలే జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఊర రాంమూర్తి యాదవ్ మాట్లాడుతూ మహిళలకు చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్ అమలు జరిగితేనే సావిత్రిబాయి పూలే ఆశయం నెరవేరుతుందన్నారు. అనంతరం ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ వీరబోయిన లింగయ్య యాదవ్, కళాశాల ప్రిన్సిపాల్ బాలగౌడ్, పాలోజు మహేష్‌చారి, పరాల సాయి పాల్గొన్నారు.

మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

అర్వపల్లి: సావిత్రీ బాయి పూలే జయంతి సందర్భంగా జాజిరెడ్డిగూడెం జెడ్పీహెచ్ఎస్‌లో బుధవారం మహిళా ఉపాధ్యాయులను పాఠశాల ఆధ్వర్యంలో ఎంఈఓ బాలునాయక్ సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, సోమయ్య, సంపత్, మంజుల, ఇందిరమ్మ, ఉమ, రాజ్యలక్ష్మి, రజిని, చంద్రకళ, వెంకటేశ్వర్లు, లింగస్వామి, యాదగిరి, వెంకట్, జలేందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

నాగారం: మండల పరిధిలోని పసునూర్ మోడల్ స్కూల్‌లో బుధవారం సావిత్రీబాయి పూలే జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కుంట రమేష్ పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం పాఠశాలలోని మహిళా టీచర్లను సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కావలి కార్తీక్, శ్రీనివాస్, భూతం యాకమల్లు, రాజేందర్, రాజ్‌కుమార్, గణేష్, కర్ణాకర్, మానసవీణ, హరిత, రోజా, సెరీనా, తేజ, సరిత, సాయి, నరేష్, నాగరాజు, వెంకన్న, వీరన, మహేష్ పాల్గొన్నారు.

పూలే ఆశయ సాధనకు కృషి చేయాలి

నాగారం: సావిత్రీ బాయి పూలే ఆశయ సాధనకు కృషి చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలేబోయిన కిరణ్ అన్నారు. బుధవారం నాగారం మండల పరిధిలోని పసునూర్ మోడల్‌స్కూల్‌లో సావిత్రీబాయి చిత్రపటానికి నివాళులర్పించారు.

తుంగతుర్తి: మండల పరిధిలోని కొత్తగూడెం ప్రాథమిక పాఠశాలలో బుధవారం సావిత్రీబాయి పూలే జయంతి నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పరమేష్, ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. అదేవిధంగా అలాగే బీఆర్‌ఎస్, అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో తుంగతుర్తిలోని సావిత్రీబాయిపూలే విగ్రహానికి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, తాటికొండ సీతయ్య, గుండగాని రాములు, తునికి సాయిలు, రమేష్, వెంకటనారాయణ, శ్రీను, రవికుమార్, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, అశోక్ పాల్గొన్నారు.


తుంగతుర్తి: కొత్తగూడెం ప్రాథమిక పాఠశాలలో..


నాగారం : పసునూర్ మోడల్ స్కూల్‌లో మహిళా ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు


సూర్యాపేటటౌన్: పూలే చిత్రపటానికి పూలమాల వేస్తున్న రాంమూర్తి


దురాజ్‌పల్లి: సావిత్రీబాయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న విద్యార్థులు


భానుపురి: పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సత్యనారాయణ పిళ్లై


తిరుమలగిరిలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో..

కొనసాగుతున్న ధనుర్మాసోత్సవాలు


వేణుగోపాలస్వామి దేవాలయంలో పూజలు చేస్తున్న భక్తులు

భానుపురి (సూర్యాపేట): సూర్యాపేట పట్టణంలోని శ్రీవేణుగోపాలస్వామి దేవాలయంలో ధనుర్మాసోత్సవాలు కొనసాగుతున్నాయి. ఈమేరకు గోదాదేవి అమ్మవారిని బుధవారం గాజులతో అలంకరించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల మురళీధర్ చార్యులు తెలిపారు. కార్యక్రమంలో ఆండాళ్ గోష్టి భక్త బృందం సభ్యులు గోదా దేవి, ఉప్పల గోపాలకృష్ణయ్య, కందిమల్ల శంకర్, విజయలక్ష్మి, శ్రీరంగం రాము, మాధవి, మాడిశెట్టి విజయ్ కుమార్, హైమావతి, వల్లి, సోమలక్ష్మి, పాముల పద్మ, వెంపటి భాగ్యలక్ష్మి పాల్గొన్నారు. అదేవిధంగా శ్రీవేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో గోదా అమ్మవారికి గాజులతో అలంకరించారు. తాడికొండ రామ్మూర్తి– మంజుల దంపతులు స్వామివారికి 1008 లడ్డూలతో విశేష అర్చనలు చేశారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలచార్యులు, ఆలయ కార్యనిర్వహణ అధికారి వై.శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణయ్య, గజ్జల రవీందర్, జ్ఞానకుమారి, వనజ, దుబ్బాక సుభాషిని, సరోజ, లక్ష్మీ, అరుణమ్మ పాల్గొన్నారు.

పిల్లలమర్రి ఆలయంలో..

సూర్యాపేట రూరల్: సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని పిల్లలమర్రి శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా బుధవారం 1008 డజన్ల గాజులతో గోదాదేవి అమ్మవారిని అలంకరించారు. కార్యక్రమంలో ముడుంబై సారిక, గవ్వ వియలక్ష్మి, గవ్వ అహల్య, సువర్ణ, దేవరశెట్టి పద్మ, సంధ్యారాణి, రమాదేవి, అనసూర్య, ఐలమ్మ తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారికి వస్త్రోత్సవం

అర్వపల్లి: జాజిరెడ్డిగూడెంలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి దేవాలయంలో ధనుర్మాసోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా బుధవారం గోదాదేవి అమ్మవారికి వస్త్రోత్సవం నిర్వహించారు. మహిళలు అమ్మవారికి మంగళహారతులు ఇచ్చి పూజలు చేశారు. కాగా వస్త్రోత్సవాన్ని పురస్కరించుకొని పసుపు, కుంకుమ, గాజులు సమర్పించారు. కార్యక్రమంలో అర్చకులు అర్వపల్లి రాంబాబుఅయ్యంగార్, పవన్‌కుమార్ పాల్గొన్నారు.

మట్టి తరలింపును అడ్డుకున్న గ్రామస్తులు

ఆత్మకూర్ (ఎస్)(సూర్యాపేట): మండల పరిధిలోని కందగట్ల గ్రామం నుంచి పాతర్లపహాడ్ వద్ద చేస్తున్న వెంచర్‌కు వారం రోజులుగా ఎలాంటి అనుమతులు లేకుండా టిప్పర్ల సాయంతో మట్టి తరలిస్తున్నారు. దీంతో రోడ్లు పాడవుతున్నాయంటూ బుధవారం కందగట్ల గ్రామస్తులు టిప్పర్లను అడ్డుకున్నారు. టిప్పర్లపై కేసు నమోదు చేయాలని రెవెన్యూ అధికారులను కోరారు.

నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడిన సుశీలమ్మ


నాగారంబంగ్లాలో సుశీలమ్మ మృతదేహానికి నివాళులర్పిస్తున్న గుంటకండ్ల జగదీష్‌రెడ్డి

నాగారం: నాగారం మండల కేంద్రానికి చెందిన స్వాతంత్ర్య సమర యోధుడు గుంటకండ్ల పిచ్చిరెడ్డి సతీమణి, కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకురాలు గుంటకండ్ల సుశీలమ్మ మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం ఆమె మృతదేహాన్ని హైదరాబాద్ నుంచి నాగారంబంగ్లాకు తీసుకువచ్చారు. ఆమె మృతదేహాన్ని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సందర్శించి, నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన మాట్లాడుతూ నాటి నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన ధీరవనిత సుశీలమ్మ అని అన్నారు. నివాళులర్పించిన వారిలో గుంటకండ్ల రామచంద్రారెడ్డి, కరుణకుమారి, కడియం పరమేశ్వర్, ఐజేయూ జనరల్ సెక్రటరీ శ్రీనివాస్‌రెడ్డి, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్న చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ నాయకులు గుగులోతు రాజారాం, గుండగాని అంబయ్యగౌడ్, గుంటకండ్ల ముకుందారెడ్డి, దోమల బాలమల్లు, గుంటకండ్ల వీరారెడ్డి, చిప్పలపల్లి సోమయ్య, చిప్పలపల్లి రాములు, కురం వెంకన్న, ఉపేందర్, కొనిరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి, మల్లేష్, సోమిరెడ్డి, మురళి, సీపీఎం నాయకులు ఉన్నారు. కాగా.. సుశీలమ్మ మృతదేహాన్ని సూర్యాపేటలోని మెడికల్ కళాశాలకు అప్పగించారు.

అభివృద్ధి పనులు కొనసాగించాలి

సూర్యాపేట రూరల్: గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను కొనసాగించాలని ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. బుధవారం సూర్యాపేట మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. నూతనంగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సహకారం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ జీడి భిక్షం, ఎంపీడీఓ శ్రీనివాసరావు, తహసీల్దార్ శ్యామ్‌సుందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రామసాని శ్రీనివాస్‌నాయుడు పాల్గొన్నారు.

న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి

చివ్వెంల(సూర్యాపేట): న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యుడు దుస్సా జనార్దన్ అన్నారు. బుధవారం జిల్లా కోర్టు ప్రాంగణంలోని బార్ అసోసియేషన్ హాల్‌లో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గొండ్రాల అశోక్, ఉపాధ్యక్షుడు కంచర్ల సతీష్ కుమార్, శ్రీనివాస్, రమేష్, సోమేష్ కుమార్, మురళి, హస్సేన్, నరసింహారావు, రంజిత్ కుమార్, వెంకటేశ్వర్లు యాదవ్, అశోక్, వెంకటేశ్వర్లు, రాజారాం, వెంకరత్నం పాల్గొన్నారు.

యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

తుంగతుర్తి: టీయూఎస్ యూటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్లు, డైరీని బుధవారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో ఆ సంఘం నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు కొండగడ్పుల యాకయ్య, టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్షుడు మల్లేపాక రవీందర్, యూటీఎఫ్ నాయకులు వేము రవీందర్‌రెడ్డి, వెలుగు రమేష్, కళమ్మ, కృష్ణవేణి, గణేష్, హరిత, ఉప్పలయ్య, హరీష్, రాజు, నవీన్, ప్రసాద్, రవికుమార్, రమేష్, సూర్యప్రకాశ్, నాగరాజు, శ్రీను, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, నర్సింహులు పాల్గొన్నారు.

పొలాల నుంచి మురుగునీటి తరలింపు పనులు ప్రారంభం

అర్వపల్లి: జాజిరెడ్డిగూడెం శివారులోని కొత్తగూడెం వెళ్లే దారి వెంట పొలాల్లోకి మురుగు నీరు చేరి రైతులు భూములను పడావు పెడుతున్నారు. ఈ విషయాన్ని అర్వపల్లిలో ఇటీవల నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే సామేలు దృష్టికి రైతులు తీసుకెళ్లారు. దీంతో ఎమ్మెల్యే గ్రామానికి వెళ్లి మురుగు నీరు నిలిచిన పొలాలు పరిశీలించి, కలెక్టర్ వెంకట్రావ్‌కు ఫోన్ చేసి తెలియజేశారు. దీంతో ఆయన స్పందించి సమస్యను పరిష్కరించాలని పేర్కొన్నారు. ఈమేరకు పొలాల నుంచి మురుగు నీటిని మూసీ నదికి తరలించేందుకు కాలువ తవ్వించి సిమెంట్ పైపులు వేయిస్తున్నారు. బుధవారం ఈ పనులను తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు, ఎంపీటీసీ నర్సింగ నాగమ్మశ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి పరిశీలించారు. ఎమ్మెల్యే చొరవతో కాలువ నిర్మాణ పనులు మొదలు కావడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


జాజిరెడ్డిగూడెంలో కాలువ తవ్వి వేస్తున్న పైపులు

అన్నింటికీ ఒకే దరఖాస్తు చేసుకోవాలి


తిరుమలగిరి: తొండ గ్రామంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు


పెన్‌పహాడ్: భక్తళాపురంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

తిరుమలగిరి (తుంగతుర్తి): రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ హామీలకు ఒక్కటే దరఖాస్తు చేసుకోవాలని జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి మాధవరెడ్డి కోరారు. బుధవారం తిరుమలగిరి మండలం తొండ గ్రామంలో గ్రామసభ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ నెమురుగొమ్ముల శాతవాహనరావు, తహసీల్దార్ రమణారెడ్డి, మండల పంచాయతీ అధికారి మారయ్య, వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, సీహెచ్ఓ బిచ్చునాయక్, పంచాయతీ కార్యదర్శి యాకూబ్‌రెడ్డి పాల్గొన్నారు. అదే విధంగా జలాల్‌పురంలో జరిగిన గ్రామ సభలో ఎంపీడీఓ ఉమేష్‌చారి, సర్పంచ్ కొమ్ము వెంకన్న, మండల విద్యాధికారి శాంతయ్య, పంచాయతీ కార్యదర్శి రాధిక తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పథకాలు వర్తింపజేయాలి

పెన్‌పహాడ్: అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అభయ హస్తం ద్వారా పథకాలను అందించాలని ఎంపీపీ నెమ్మాది భిక్షం అన్నారు. బుధవారం మండల పరిధిలోని భక్తళాపురం, రంగయ్యగూడెం, అనాజిపురం, దోసపహాడ్ గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలనలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రమేష్, ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్, తహసీల్దార్ మహేందర్‌రెడ్డి, ఎంపీఓ నరేష్, ఏఓ కృష్ణసందీప్, ఆర్ఐ స్వప్న, ఏపీఎం అజయ్‌నాయక్, ఏపీఓ రవి పాల్గొన్నారు.

పసునూర్‌లో ప్రజాపాలన

నాగారం: ప్రజాపాలనను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ కూరం మణి కోరారు. బుధవారం నాగారం మండల పరిధిలోని పసునూర్ గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జి.శోభారాణి, డీటీ షాహిన్‌బేగం, సర్పంచ్ వేలర్పుల సాలయ్య, ఎంపీటీసీ ఏగూరి మంజుల, ఉప సర్పంచ్ కృష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తొడుసు లింగయ్య, పొదిల నరేష్ పాల్గొన్నారు.

అందరూ దరఖాస్తు చేసుకోవాలి

మద్దిరాల: అర్హులందరూ అభయహస్తం పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్ అన్నారు. బుధవారం మద్దిరాల మండల పరిధిలోని చందుపట్ల గ్రామంలో ఆయన ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ అమీన్‌సింగ్, ఎంపీడీఓ సరోజ, ఎంపీఓ రాజేష్, సర్పంచ్ కస్తూరి రాణి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

తుంగతుర్తి: మండల కేంద్రంతో పాటు తూర్పుగూడెం, వెంపటి, బండరామారం గ్రామాల్లో తహసీల్దార్ యాదగిరిరెడ్డి ప్రజా పాలన దరఖాస్తులు స్వీకరించారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్‌లు సంకినేని స్వరూపరవీందర్‌రావు, గుజ్జ పూలమ్మ, అబ్బగాని పద్మ, ఎంపీటీసీలు ఉప్పుల పద్మ, వీరస్వామి, లక్ష్మి, ఏడీఏ జగ్గునాయక్, ఏఓ బాలకృష్ణ పాల్గొన్నారు.

నూతనకల్: మండల పరిధిలోని మిర్యాల, ఎర్రపహాడ్ గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమాల్లో భాగంగా తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీఓ ఇందిర దరఖాస్తులు స్వీకరించారు. మిర్యాలలో 1170, ఎర్రపహాడ్‌లో 1206 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు గుర్రం సత్యనారాయణగౌడ్, కనకటి సునిత, ఎంపీటీసీ గాడ్దుల రజితలింగరాజు, జక్కి పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలనతో ప్రజా సమస్యల పరిష్కారం

అర్వపల్లి: ప్రజాపాలన కార్యక్రమంతో ప్రజల సమస్యలు పరిష్కారం కానున్నాయని ఎంపీపీ మన్నె రేణుక అన్నారు. బుధవారం కొమ్మాల, రామన్నగూడెంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభలో దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచారి, ప్రత్యేకాధికారి రామారావునాయక్, తహసీల్దార్ శ్రీనివాసులు, ఏఓ శశిధర్‌రెడ్డి, సర్పంచ్‌లు గంగధరి వెంకటమ్మ, రమావత్ పీరమ్మ, ఎంపీటీసీ బిక్కునాయక్, ఎంపీఓ సందీప్‌కుమార్, కార్యదర్శులు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

చివ్వెంల (సూర్యాపేట): ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ రంగారావు, ఎంపీడీఓ ఎల్.లక్ష్మి కోరారు. బుధవారం చివ్వెంల మండల పరిధిలోని ఎంజీనగర్‌తండా, రోల్లబండతండా, వల్లభాపురం, ఉండ్రుగొండ గ్రామాల్లో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ఝాన్సీ, ఎంపీఓ గోపి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

అభ్యసన సామర్థ్యాలు పెంపొందించాలి

నాగారం: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెంపొందించాలని మండల నోడల్ అధికారి వాసం ప్రభాకర్ అన్నారు. బుధవారం నాగారం మండల పరిధిలోని లక్ష్మాపురం ప్రాథమిక పాఠశాలలో తరగతుల బోధన, వర్క్ షీట్స్, ఫార్మెటివ్ అసెస్‌మెంట్, సమ్మెటివ్, ఎఫ్ఎల్ఎన్ పరీక్ష పత్రాలు పరిశీలించారు.

సీపీఐ(ఎంఎల్)లో చేరిక

నాగారం: మండల పరిధిలోని డి.కొత్తపల్లి గ్రామంలో బీఆర్‌ఎస్‌కు చెందిన పలువురు కార్యకర్తలు బుధవారం సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీలో చేరారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు యానాల సుధాకర్‌రెడ్డి, ఏఐకేఎంఎస్ డివిజన్ అధ్యక్షుడు సంపెట కాశయ్య, సైదులు, కళింగారెడ్డి, ఏళబోయిన లింగయ్య, ఉపేంద్రచారి, రమేష్, సైదులు, లింగస్వామి, సోమయ్య, లక్ష్మణ్ పాల్గొన్నారు.

గ్యారంటీల అమలుపై ప్రశ్నిస్తే దాడులా?

- మాజీ ఎమ్మెల్యే కిశోర్‌కుమార్


చికిత్స పొందుతున్న బాధితుడిని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే కిశోర్

అర్వపల్లి: ఆరు గ్యారంటీల అమలుపై బీఆర్‌ఎస్ శ్రేణులు ప్రశ్నిస్తే కాంగ్రెస్ నాయకులు దాడులకు పాల్పడటం తగదని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. మండల పరిధిలోని కోమటిపల్లిలో కాంగ్రెస్ నాయకుల దాడిలో గాయపడి సూర్యాపేట ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మహేష్‌తో పాటు అతడి కుటుంబ సభ్యులను బుధవారం జెడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపికయుగంధర్‌రావుతో కలిసి పరామర్శించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడారు. బాధ్యులపై చర్యలు తీసుకోకపోతే జరిగే పరిణామాలకు పోలీసులే బాధ్యులవుతారని హెచ్చరించారు. పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో అభివృద్ధే ఎజెండాగా పనిచేశామని తెలిపారు. కాంగ్రెస్ నేతలు చిల్లర పనులు మానేసి ఆరు గ్యారంటీల అమలుపై దృష్టి పెట్టాలని సూచించారు. బీఆర్‌ఎస్ శ్రేణులు అధైర్య పడొద్దని, అండగా ఉంటామని తెలిపారు. సమావేశంలో రజాక్, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, పందిరి యుగంధర్, బొడ్డు రామలింగయ్యయాదవ్, వల్లపు గంగయ్య, కమటం రాజు, నున్న గిరి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.